

# సమాంతర రేఖలు

ఎన్. రామగోపాల్

"డాక్టర్"

"ఎస్"

"బెడ్ నెంబరు ఫోర్‌కి సీరియస్‌గా వుంది. మీరు అర్జంటుగా రావాలి"

"ఎవరూ? ఆ హార్టుకంప్లైంటు పేషెంటేనా?"

"అవును డాక్టర్!"

"సరే...వస్తున్నా!...ఇదుగో, డాక్టర్ ప్రభాకర్‌ని కూడ రమ్మను"

"ఎస్ మేడమ్"

కుర్చీనుండి లేస్తూ టైము చూసుకుంది డాక్టర్ అనూరాధ. ఏడున్నర.

"అరె.....చాలా అయిందే, పాపం బాబు నా గురించి చూసి పడుకొనివుంటాడు. ప్రొద్దున్న సినిమాకు తప్పకుండ వెళ్దామని చెప్పాను" అనుకుంటూ వార్డులోకి నడిచింది.

అప్పటికే బెడ్ దగ్గరకు డాక్టర్ ప్రభాకర్ వచ్చి ఉన్నాడు. కేసు సీరియస్ కావడంతో తప్పని సరిగా ఆపరేషన్ చేసి యింటికి వచ్చేసరికి రాత్రి పదకొండయింది.

రాగానే ఆయా

"మీగురించి బాబు చూసి చూసి భోజనం చెయ్యకుండ పడుకున్నారమ్మా! ఎంత బ్రతిమాలినా తినలేదు" అంది.

మౌనంగా మేడెక్కి బాబు గదిలోనికి వెళ్ళింది. అయిదేళ్ళబాబు అమాయకంగా నిద్రిస్తున్నాడు. కళ్ళల్లో నీళ్ళు తిరుగుతుండగా అమాంతంగా బాబు ముఖం మీద ముద్దు పెట్టుకుంది. ఉదయం తను లేచేసరికి బాబు కాన్వెంటుకు పోతాడు, మరల తాను రాత్రి వచ్చేసరికి నిద్రపోతాడు. తామిద్దరు కలసి ఉండేది చాలా తక్కువ. 'బాబూ, రేపు తప్పకుండ సినిమాకు వెళ్దామమ్మా. తప్పకుండా" అనుకుంటూ అలానే భోజనంచేయకుండ ప్రక్కనే పడుకుంది.

చదువుకొనే రోజుల్లో తన జీవితమంతా ప్రజాసేవ చేస్తానని ప్రతిజ్ఞలు చేయడం, తీరా నిజ జీవితంలో ఆ సేవలే తన సుఖశాంతులను, చివరకు మమకారాలను కూడ దూరం చేస్తుంటే పడే బాధను తాను స్వయంగా అనుభవిస్తుంది. లోకంలో ఎందరు ఆనందంగా జీవించడంలేదూ! తనకు మాత్రం దేముడు అన్యాయం చేసాడు. తన జీవితంలో మనస్ఫూర్తిగా నవ్వుతూ గడిపిన క్షణాలెన్ని? అప్రయత్నంగా మాధవ్ జ్ఞాపకం వచ్చాడు. అతను తనకు అగ్నిసాక్షిగా తాళికట్టిన భర్త. పేరుకు భర్తేగాని, అతనినుండి ప్రేమానురాగాలు ఏ ఒక్కనాడు పొందలేదు. రెండు సంవత్సరాల క్రితం కారు ప్రమాదంలో మరణించాడని తెలిసినప్పుడు డాక్టరుగా జాలిపడిందిగాని, భార్యగా దుఃఖించలేకపోయింది. అతను తనను కాక, తన డబ్బును ప్రేమించాడు. జరిగిందంతా కలలా కరిగిపోగల్గింది. ఇప్పుడు తన సర్వస్వమంతా బాబు మాత్రమే. ఏమైనాసరే పెద్ద భవిష్యత్తు వాడ్ని దేలా తీర్చిదిద్దాలి అనుకుంటూ నిద్రలోకి జారిగింది అనూరాధ.

* * *

ఉదయం ముఖం కడుక్కొని బాత్‌రూంనుండి వస్తుండగా బాబు లేచినట్లున్నాడు.

"మమ్మీ! నిన్న లాలేదేంటి? సినిమాకు ఎల్దాం అన్నావూ?" అన్నాడు తల్లిని చుట్టుకుంటూ.

"మర్చిపోయానమ్మా! యీ రోజు తప్పకుండ వెళ్దాము."

"ఊహూ! నువ్వెప్పుడూ అలానే అంటావు. మరి లావు!" అన్నాడు బుంగమూతి పెడ్తూ.

"ఈ రోజు నీ గురించి హాస్పిటల్‌కి వెళ్ళనుగా! మంచిబాబువు కదూ! మరి కాన్వెంటుకు బయలుదేరు, అది, గుడ్‌బాయ్" అంటూ రెండు చేతులతో దగ్గరకు తీసుకుంటూ.

అంతలో నర్సు స్వరాజ్యం వచ్చింది.

"ఏమిటి స్వరాజ్యం, రాత్రి పేషెంటు ఎలాగున్నాడు?"

"బాగానే ఉన్నాడమ్మా! కాని రాత్రి ఒకతనిని జాయిన్ చేసారమ్మా" కారు ఏక్సిడెంటట. పెద్ద దెబ్బలు లేవుగాని, తలమీద మాత్రం గట్టిదెబ్బే తగిలించి. మీరు అప్పుడే ఆపరేషన్ చేసి యింటికి వెళ్ళిపోయారు. డాక్టరు ప్రభాకర్‌గారు బేండేజి వేసారు."

"సర్లే! నువ్వు వెళ్ళు, యిప్పుడే వస్తున్నాను అన్నట్లు ఆ పదవ బెడ్ మీదున్న రామనాథంగా"

జ్వరం తగ్గిందా ?"

"ఇప్పుడే చూసానమ్మా ! నార్మల్"

"నువ్వెళ్ళు"

స్నానంచేసి, బట్టలు వేసుకొని హాస్పిటల్‌కు బయలుదేర బోతుండగా "దండాలమ్మగోరూ ! నేను రాజయ్యనమ్మ. మీ సేతి సలవవల్ల నా కూతురు బ్రతికిందమ్మ. మీ రుణం జలమ జలమలకీ తీర్చుకోలేమమ్మ. ఏదో పేదవారం, యీ పూలు పండ్లు తీసుకోమ్మా" అంటూ బుట్టెడు పళ్ళు తెచ్చి అమాంతం కాళ్ళమీద పడినంత పని చేసాడు.

"ఏమిటి రాజయ్యా ! యీ పూలూ, పళ్ళు ఎందుకు, నీ కూతురుకియ్యి. నేను చేయగలిగింది చేసాను పెద్ద గొప్పతనం ఏముంది ?" అంది నవ్వుతూ అనూరాధ.

"లేదమ్మా ! మీరు యిట్టాంటి ఊళ్ళో ఆసుపత్రి యెట్టి మాలాంటి వాళ్ళకు సేవ సేస్తున్నారు. దిగ పంతులకు సల్లగా చూడాలమ్మా" అంటూ కళ్ళద్దు కొన్నాడు.

ఆ పల్లె ప్రజల అమాయకతకు, ఆదరణకు పొంగిపోయింది

హాస్పిటల్‌లో రూర్న్ని రికార్డులు చూస్తుండగా బయట ఏవో కేకలు వినబడసాగాయి. నర్సు స్వరాజ్యం ఏదో గట్టిగా మందలిస్తున్నట్లుంది.

కొంతసేపటికి స్ప్రింగ్ డోరు తెరుచుకొని స్వరాజ్యం లోనికి వచ్చింది.

"ఏమిటి స్వరాజ్యం, బయట గొడవ ?"

"మరేం లేదు డాక్టర్ ! రాత్రి ఏక్సిడెంటు అయిన ప్రొద్దుటినుండి గొడవ. అతనికి యిప్పుడే డిస్చార్జి చెయ్యాలట. తల మీద పెద్ద గాయం ఉంది. రెండు రోజులు పడుకోవాలి అని చెప్తే "ఫరవాలేదు ఆ విషయం నాకు తెలుసు, నా బాగో గులు కూడ తెలుసు." అని యిప్పుడే వెళ్ళడానికి బయలుదేరాడు."

"భలేవాడిలాగున్నాడే ! సరే నేను చెప్తాను, యిలా పంపించు." అంది చిరునవ్వుతో డాక్టర్ అనూరాధ.

"భలే మొండి మనిషి లాగున్నాడు" అంటూ బయటకు వెళ్ళిపోయింది నర్సు.

ఎక్స్‌రే రిపోర్టులను పరీక్షగా చూస్తున్న అనూరాధ.

"గుడ్‌మార్నింగ్ డాక్టర్" అన్న పిలుపుతో తలెత్తి చూసి, ఒక్కసారిగ షాక్ తిన్నట్లు చూడ సాగింది.

ఎదురుగా నించున్న వ్యక్తి పరిస్థితి కూడ అలానే ఉంది, అతనుకూడ గుర్తుపట్టగించి అలానే చూడసాగేడు.

"మువ్వా... నువ్వు... నువ్వు..." తడబడ సాగింది. ఆమె కంటే అతనే ముందు తేరుకొని, నెమ్మదిగా ఆమెకు ఎదురుగా ఉన్న కుర్చీమీద కూలబడ్డాడు నెమ్మదిగా.

"ఏమిటి అనూరాధా ! యిదంతా కలగా ఉంది, యీ క్లినిక్ నీదా ?" అన్నాడు ఆశ్చర్యంగా.

అప్పటివరకు అలానే చూస్తున్నామె అమాం తంగ తలవంచుకొని ఏడ్వసాగింది. కొంత సేపటికి,

"ఛా...ఏడుస్తున్నావా ? యిటు చూడు అనూ, అరె... మరి నేను వెళ్ళిపోతాను" అన్నాడు.

దిగ్గున తలెత్తి చూసింది

చిరునవ్వుతో తననే చూస్తున్నాడు.

అదే చిరునవ్వు, ఒకనాడు తనను ఆకర్షించి. తనచే ఆరాధింప జేసింది.

"నువ్వు...నువ్వు... సముద్రంలో స్నానం చేస్తూ చచ్చిపోయావని చెప్పారు" అంది దుఃఖాన్ని ఆపుకుంటూ.

"నేనా !" గట్టిగానవ్వుతూ. పున్నట్లుండి ఒక్క క్షణం మౌనంగా వుండి.

"ఊహూ ! ఇప్పుడు అర్థం అయింది" అన్నాడు నెమ్మదిగా.

ఏమిటి ? అన్నట్లు తలెత్తి చూసింది.

"నేను చచ్చిపోయానని తెలిసి, యింకొకరితో వివాహం చేసుకున్నావు, కాని మా మామయ్య ఏం చెప్పాడో తెలుసా, మీకు నన్ను పెళ్ళి చేసు కోవడం యిష్టం లేదని, అందుచేత మరొకర్ని చేసుకుంటున్నావని"

"అయితే అసలు నిజం తెలియదన్నమాట" అంది అతని ముఖంవంక పరీక్షగా చూస్తూ.

గెడ్డం బాగా పెరిగి వుంది. జుట్టంతా చిందర వందరగా వుంది. నుదుటి మీద బేండేజి కట్టబడి వుంది. బట్టలన్నీ మాసిపోయి వున్నాయి. అతన్ని చూసి. వ్యక్తిత్వమున్న ఒక డాక్టరుగా ఎవరూ అనుకోరు. ఒకానొకప్పుడు అతను తన హృద యేశ్వరుడు.

"ఏమిటి అనూ...... సారీ అనూరాధా ! అలా చూస్తున్నావు ?"

"ఏమీ లేదు, ఒకానొకప్పుడీ రాజేంద్ర నేనా ?" అంది.

"అదా నీ అనుమానం. అప్పుడు మనం చదువుకొనేటప్పుడు రాధా ప్రేమికుడు రాజేంద్రను యిప్పుడు కేవలము స్నేహితుడు రాజేంద్రను. అన్నట్లు చూడు అనూ... భలే ఆకలిగా ఉంది. ఏదైన తెప్పించు... భోజనంచేసి నాల్గురోజు లైంది. డబ్బుల్లేవు..." అన్నాడు తేలిగ్గా నవ్వేస్తూ.

అనూరాధకు గుండెలుపిండినట్లు అనిపించింది. ఒకానొకప్పుడు తనకోసం విలివాలు, పిక్నిక్‌లు. తీసుకుపోయిన రాజేంద్ర యీనాడు బికారిలా తన దగ్గరకు వచ్చాడు.

"ఏంటి రాధా ? ఆలోచిస్తున్నావు. నాగురించేనా యిప్పుడు నా క్వాలిఫికేషన్ ఏమిటో తెలుసా ? రాజేంద్ర... త్రాగుబోతు అదే నా సర్వస్వం. నిన్న బాగే కారుకింద పడ్డా. ఎవరో డ్రైవింగ్ సరిగ్గా రాదులావుంది, చంపకుండ బ్రతికించాడు." అన్నాడు.

అనూరాధ లేచి నుంచుంది.

"ఎక్కడికి ?" ఆశ్చర్యంగా అడిగాడు.

"ఇంటికి." అంది బయటకు నడుస్తూ.

"చూడు స్వరాజ్యం ! ఇంటికి వెళ్తున్నాను, తలనొప్పిగా వుంది. డాక్టర్ ప్రభాకర్‌ని హాస్పిటల్ చూసుకోమని చెప్పు." అంటూ కారు డోరు తెరి చింది.

"కమాన్, రాజేంద్ర."

"అదృష్టవంతురాలివి రాధా !" అన్నాడు నెమ్మ దిగా, కారు వంకా, బయట పెట్టిన ఆమె పేరుతో వున్న బోర్డు వంక చూస్తూ. 'డాక్టర్ అనూరాధ, యం. బి. బి. ఎస్.' ప్రక్కన మరొకరి పేరు తప్పిస్తుందేమోనని చూసాడు. లేదేమిటా అని కుంటూ కారెక్కాడు.

కారు పోర్టికోలో ఆగింది.

ఇల్లంతా యెంతో అధునాతనంగా అమర్చబడి ఉంది.

"ఇదుగో రాజేంద్ర ! స్నానంచేసి వచ్చేసరికి భోజనం సిద్ధం చేస్తాను" అంటూ టవలు అంది చ్చింది అనూరాధ

"భోజనం చెయ్యను"

ఆశ్చర్యంతో అతనివంక చూసింది.

"నిన్ను చూసేసరికి ఆకలి తీరిపోయింది" అన్నాడు నవ్వుతూ.

"ఇంకా చిన్నతనం పోలేదు నీకు" అంది తనూ నవ్వుతూ.

"అన్నట్లు ఎక్కడా నీ పతిదేవులు కనపడటం లేదు. ఆయనతో నన్నొకసారి పరిచయంచేస్తావు ?"

అప్పటివరకు నవ్వుతున్న ఆమె ముఖం చిన్న బోయింది, తలవంచుకొని లోనికి వెళ్ళిపోయింది.

భోజనం చేసి తీరిగా సోఫామీద కూర్చొని ఏదో మేగజైన్ తిరగవేయసాగేడు. కొంతసేపటికి అనూరాధ కూడ వచ్చి ఎదురగా కుర్చీలో కూర్చొని అతనివంకే చూడసాగింది.

"ఏమిటి అనూరాధా ! అనుకోకుండ కలుసు కున్నాం. నేను యిక్కడికి వచ్చి నాల్గు రోజు లైంది. నా జీవితం చెప్పమంటావా ?"

"వద్దు రాజేంద్రా ! జరిగినదంతా పీడకలగా మర్చిపో. నా గురించి నీ నిండు జీవితాన్ని పాడు చేసుకున్నావు" అంది బాధగా.

ఒక్క నిముషం తల వంచుకొని, నెమ్మదిగా నవ్వుతూ "మొట్టమొదట మన పరిచయం విచి త్రంగ జరిగింది కదూ ? అప్పుడు నేనుథర్డియర్‌లో ఉన్నాను, నువ్వు ఫస్టియర్. క్లాస్‌బ్యాచ్ అని నీకు పేరుంది కదూ ?"

"ఊ !" అంది సిగ్గుతో తలవంచుకుంటూ అనూరాధ.

"అప్పట్లో ఆడవాళ్ళంటే నాకు యింటరెస్టు ఉండేదికాదు మా వాళ్ళంతా మెచ్చుల్లో, రూముల్లో యిదే గొడవ. ఆ సంవత్సరం రేగింగ్ యెక్కువగ ఉంది. ఎడ్మిషన్లు టైములో కాలేజీబలే సందడిగా ఉండేది. ఆ రోజు ఎనాటమీ క్లాసుకుపై మయిందని రీడింగ్ రూం నుండి బయలుదేరేసరికి ప్రిన్సిపల్ రూం ముందు చాలామంది గుమిగూడి వున్నారు. చాలా గొడవగావుంది మధ్యలో ఒకమ్మాయి భయం భయంగనిల్చొని వుంది. నాకు భలే జాలి వేసింది. పేరు అనూరాధ అని ఎవరో ప్రక్కన అనుకుం టుంటే విన్నాను, అప్పటికే టైంఅయిపోవడంతో క్లాసుకు వెళ్ళిపోయాను. ఎందుకో ఆ రాత్రి మరల ఆ ముఖం జ్ఞాపకం వచ్చింది"

చెప్పుతున్నవాడల్లా ఆగి ఆమెవంక చూశాడు రాజేంద్ర. మౌనంగా వినసాగింది.

ఆ రాత్రి మూడుగంటలు ప్రభాకర్ "నాసొవా

రాజేంద్రా. యీ రోజు మనవాళ్ళు ఫ్రెషెర్సుని బాల సిన్సియర్‌గా రేగ్ చేసారు" అన్నాడు.

"అలానా" అన్నాను పుస్తకంలో పేజీలుతిప్పుతూ, "నాకు తెలుసు మా వాడు అమ్మాయిల సంగతి ఎత్తితే ఏకధాటిగా గంటలు మాట్లాడగలడు.

"అనురాధ అని ఒకామె వుంది" అన్నాడు నెమ్మదిగా. నాకు వెంటనే ఆ ముఖం జ్ఞాపకం వచ్చింది. పుస్తకం ప్రక్కన పెట్టి "ఏమిట్రా! ఏమైంది!" అన్నాను. ఆమెగురించి ఏమైనా చెప్తాడని ఆశతో.

"ఏమీ అవ్వలేదులే, నీవుచూసి ఉండవుగాని భలే ఫిగర్ లే, వాళ్ళది హైడాగ్ లే. పాపం యిందాక ఏడ్చేసింది."

"సర్లే, ఆడపిల్లల్ని యేడిపించడం వీరత్వం అనుకుంటున్నావు,"

"పోరా! వచ్చేసంవత్సరానికి వాళ్ళు తమ జూనియర్స్‌ని యెలా రేగ్ చేస్తారో తెలుసా" అన్నాడు.

ఆ మర్నాడు ఫ్రెషర్స్‌డే. ఆరోజు జూనియర్స్ అందర్ని యింటర్వ్యూ చేస్తారు. కాలేజీ లేదు. ఉదయం ఏదో మంచి యింగ్లీషు పిక్చరు ఉంది కదా అని నేను మా రూంమేట్సు వెళ్ళాము. అప్పటికే హాలునిండా జనం ఉన్నారు. పై వరసలో చివరన ఓ ఇద్దరు అమ్మాయిలు కూర్చునివున్నారు. వెనుక వరుసలో మా క్లాస్‌మేట్సు కూర్చొని యీలలు, కేకలు వేయసాగేరు. నేను నవ్వుకున్నాను. సాధారణంగా మెడికల్ స్టూడెంట్లు సినిమాకి వచ్చేరంటే ముందు వాళ్ళను సినిమా చూడనివ్వరు.

"చూడుగురూ! ఆ అమ్మాయే అనూరాధ" అంటూ పొడిచాడు ప్రభాకర్. ఉలిక్కిపడి వెనక్కి చూసాను. ఆ అమ్మాయి. తలదించుకొని కూర్చుంది. కళ్ళనిండ నీరు కమ్ముకొని ఉంది. ఏ క్షణంలోనైన చెంపల మీదనుంచి కారేటట్టుంది. ప్రక్కన ఓ సీనియర్ అమ్మాయి ఉంది. మగవారితో పాటు ఆమెపై వేసే కామెంట్లకు తనూ ఆనందిస్తుంది. నాకు భలేకోపం వచ్చింది. లేచి నించొని ఆమె వద్దకు నడిచాను. మా వాడు నా వంక ఆశ్చర్యంగా చూడసాగేడు.

దగ్గరకు వచ్చిన నన్నుచూసి మరింతగా ముడుచుకుపోతూ తలెత్తి చూసిందామె.

"హలో, రాధా! ఎప్పుడు జాయిన్ అయ్యావు! నీ గురించి మామయ్య వ్రాసాడు". అన్నాను.

ఆ అమ్మాయి మరింత ముడుచుకుపోయింది. వెనకనున్నవాళ్ళు ఒక్క క్షణం గొడవమాని నా వంక చూస్తూ గుసగుసలాడ సాగేరు.

"భలేదానివే, రాధా, సర్లే, బయటకురా! అంతా కులాసా!" అన్నాను రెండు చేతులూ ఆమె కుర్చీమీద వేసి ముందుకు వంగుతూ, వెనకనుండి.

"ఏంటి గురూ, యీ అన్యాయం" అంటూ కేకలు వినబడ్డాయి. తలెత్తి "సారీ ఫ్రెండ్స్, షి యీజ్ మై రిలెటివ్" అన్నాను.

"క్షమించండి, అలా బయటకు రండి, నేను అల్లరివాణ్ని కాదు" అన్నాను అతి నెమ్మదిగా. ఏమనుకుందో నెమ్మదిగా లేవబోతుంటే చనువుగా ఆమె చేయి అందుకుంటూ "బయటకు వెళ్దాము రాధా! చాలా విషయాలు మాట్లాడాలి" అన్నాను గట్టిగా వెనుకవాళ్ళకు వినిపించేలా. హాలు బయటకు వచ్చేదాక మాట్లాడుకోలేదు. వెనుక నుండి మా క్లాస్‌మేట్సు నా వంక జెలసీగా చూస్తున్నారని నాకు తెలుసు. బయటకు వచ్చాక ఒక్కసారిగా ఏడ్చేసింది ఆ అమ్మాయి. ఎందుకనో మరి, బహుశ నన్నుకూడ అనుమానించి వుండేమో.

"అదికాదు రాజేంద్ర. అప్పటి పరిస్థితిలో... అంతే అంతా కొత్త, జాయిన్ అయి నాలుగు రోజులు కూడ కాలేదు. అందులోనూ కొత్తవ్యక్తివి" అంది నవ్వుతూ అనురాధ.

"తర్వాత చెప్పమంటావా!"

"అక్కరలేదులే, నన్ను ప్రక్కనున్న హోటలుకి తీసుకువెళ్ళావు. ధైర్యం చెప్పావు. అప్పుడు ఆ అమ్మాయికి నీలోవున్న వ్యక్తిత్వం నచ్చింది. తర్వాత చాలాసార్లు అదే హోటల్‌కి తీసుకువెళ్ళావు" అంది.

"తర్వాత నేను ధైర్యంచేసి అంటే మన పరిచయం మొదట్లోనే ఉండగా ఒకసారి సరదాగా

సింగారం



యం. యస్. ఆర్. శ్యాం

# ఇదా నాగరికత?

— కుమారి యం. జి. సరస్వతి

నాగరకత విజృంభించిన ఈ రోజుల్లో
భారతీయ సంస్కృతి
సభ్యత కనుమరుగైన పట్టణ వీధిలో
ముక్కుకు మెరుస్తున్న ముక్కెరను
కంటి చివరనుండి చూచుటకు యత్నిస్తూ
మెడ తిప్ప లేనన్ని పువ్వులతో
పారాణి అద్దిన పాదాలతో
పట్నాన్ని కన్నులార చూడాలనే ఉబలాటంతో
ఒయ్యారం ఒలకబోస్తూ
నిలిచిందో పల్లెపడుచు

నడినెత్తిపై ముడి చుట్టుకుని
స్లీవ్ లెస్ జాకెట్ తో
బొడ్డుక్రిందికి జార్చిన నైట్ చీరతో
హంస నడకతో
కదలిపోయిందో మోడరన్ లేడీ

బాబ్డ్ హెయిర్ తో
మోకాళ్ళపైకి గౌనుతో
లిప్‌స్టిక్ పెదాలతో
నవ్వులు చిందిస్తుండగా
గాగుల్స్ కొనగోటితో సద్దుతూ
హేండ్ బాగ్‌ను సుతారంగా ఊపుతూ
టక టక లాడుతున్న హైహీల్స్‌తో
సాగిపోయిందో అప్ టు డేట్ లేడీ

ఇరుకు పాంట్ తో అవస్థపడుతూ
మద్యం సేవించి
లజ్జవిడిచి తూలుతూ
సోలిపోయాడో ఫ్యాషనబుల్ జంటిల్‌మన్
నడి వీధిలో ......

బిత్తరపోయింది పల్లెపడుచు
తనవంక చూచుకుంది అమాయకంగా
పరుగున పల్లెకు చేరింది.

---

నీకో లెటర్ వ్రాసాను. గుర్తుందా? అది వ్రాయడానికి మూడురోజులు పట్టింది. తీరా పోస్టుచేసాక భయం వేసింది. మన పరిచయం అప్పటికే కాలేజీలో చాలమందికి తెలిసిపోయింది. నీకు కనబడకుండ తప్పించుకు తిరగసాగేను. నాల్గు రోజుల తర్వాత ఒక నీలిరంగు కవరు అందమైన అక్షరాలతో నాకు వచ్చింది. చదివింతర్వాత నేను పొందిన ఆనందం ఏమి చెప్పగలను. జీవితంలో నిజంగ ప్రేమ యెంత తీపిదో ఆనాడు తెలిసింది. నాకు అప్పటివరకు ప్రేమలు, మెడికల్ కాలేజి వివాహాలపై అంతగ మంచి అభిప్రాయం ఉండేదికాదు."

"ఆరోజు జ్ఞాపకం ఉందా అనూరాధా! నిన్ను సర్దాగ యేడిపిద్దామని శ్రీదేవి అని మరొక అమ్మాయికి లెటర్ వ్రాసినట్లు వ్రాసి, పొరపాటున నీకు పోస్టు చేసినట్లు నీకు పంపించాను.

ఒక వారం రోజుల వరకు మనం కలుసుకోలేదు. తర్వాత నువ్వు లైబ్రరీలో కనిపించావు. నన్నుచూసి తల తిప్పుకొని నీ ఫ్రెండ్ రాధా కిరణ్‌తోపాటు సీరియస్‌గ వెళ్ళిపోయావు అప్పుడు నేనెంత బాధ పడ్డానో తెలుసా! యిదంతా చిన్నతనపు తలంపులు అనూరాధా! యిప్పుడు తలచుకుంటుంటే సర్దాగ వుంటుంది. నేను మనస్ఫూర్తిగ నవ్వుతూ మాట్లాడి ఎన్ని యుగాలైనట్లో వుంది. అనుకోని విధంగా కలిశాము, అరె... సాయంత్రం నాలుగైందే!" అన్నాడు గోడమీది గడియారాన్ని చూస్తూ.

"రాజేంద్రా! అర్జెంటు కేసుంది. విశ్రాంతి తీసుకో. హాస్పిటల్‌కి వెళ్ళివస్తాను. వంటమనిషితో చెప్పివెళ్తాను. త్వరగా భోజనంచెయ్యి. నా గురించి చూడకు" అంది నుంచుని.

ఆమె ఆప్యాయతకు పరవశించి పోతూ, యీమెనా తను అపోహపడింది. అతను పూర్తిగ మర్చిపోయి మరొకరితో వివాహం చేసుకుంది అనుకున్నాడు.

అనుకోకుండ అనూరాధకు మరొక డెలివరీ కేసు తగిలింది. పూర్తిఅయి యింటికి వచ్చేసరికి రాత్రి రెండయింది. రాజేంద్రనిద్రపోయుంటాడనుకుంటూ అతని గది దగ్గరకు వచ్చి తలుపు తోసింది. మంచంమీద రాజేంద్ర లేడు. మంచంమీద నీలిరంగు కవరు ఉంది. వణుకుతున్న చేతులతో తీసి చదవసాగింది.

"శ్రీమతి అనురాధకు,

ఒకానొకప్పుడు యీ చేతులతో ప్రేమలేఖలు వ్రాసిన నీకు మరల లెటరు వ్రాస్తున్నాను. నీతో గడిపిన యీ ఒక్కరోజు నాకు చాలు రాధా! నా జీవితానికోదారి చూపించావు, ఒకానొకప్పుడు నిన్ను ప్రేమించాను, ఆరాధించాను. కాని విధి అనుకూలించలేదు. ఏమైనా నీ జీవితం సాఫీగా సాగుతుంది. నీవు నడుపుతున్న హాస్పిటల్, ప్రజలలో నీ మీది గౌరవం అంతా చూస్తుంటే నీవు చాల అదృష్టవంతురాలివి. మన జీవితాలు సమాంతర రేఖలు లాంటివి. ఏనాడు కలవరాదు. కలవవుకూడ. మొదటినుండి నేను నిరికి వాడ్నే రాధా! నీతో చెప్పకుండ వెళ్ళిపోతున్నాను. కాని యీ సారి వెళ్ళేది నిరాశాపూరిత ప్రపంచం లోనికి మాత్రంకాదు. ఉజ్వల వెలుగులోనికి, నీకూ డిగ్రి ఉంది. యిప్పటికీ చాలకాలం వృధా చేసాను. నీలాగ పేద ప్రజలకు ఉచిత వైద్యం చేస్తాను. నిన్ను చనువుగ సంబోధిస్తున్నందుకు మరేమీ అనుకోవుకదూ! నువ్వులేనప్పుడు మీ బెడ్‌రూంలో మీ దంపతుల ఫొటో చూసాను, ముచ్చటైన జంట, మన్నాను, మరి మీ శ్రీవారిని పరిచయం చెయ్యలేదేంటి! బహుశ నా జీవితంలో నీకిక కనిపించనేమో. నన్ను ఒకనాటి స్నేహితునిగ గుర్తుంచుకోగల్గితే అదృష్టవంతుడ్ని. బెస్ట్ ఆఫ్ లక్.

నీ స్నేహితుడు.
డాక్టర్. రాజేంద్ర.

ఉత్తరం పూర్తిగా చదివి కళ్ళనుండి నీరు చెంపలమీదుగ కారుతుండగ "పిచ్చి రాజేంద్ర. నిజమే సమాంతర రేఖలు ఏనాడూ కలవవు" అనుకుంది మనస్సులో డాక్టర్ అనూరాధ.